# తలుపు గొళ్ళెం!



* రచన: శ్రీ యల్. రాజాగణేష్. *

ఒకవైపు వెన్నెల! మరోవైపు నవ్వులు!!

ఒకవైపు ఎముకలు కొరికేస్తున్న చలి! మరోవైపు ఎగసిపడ్తున్న వయసు!!

గబగబా నడుస్తున్నాడు రవి.

మళ్ళీ మళ్ళీ అవే నవ్వులు!

మసిపూసుకున్న పాలరాతి విగ్రహాల్లాంటి వెన్నెల్లో, వెలుగుతున్న వీధి దీపాల్లాంటి, వెల కమ్ముడుపోతూ, వెలవెలపోతూ, గలగలానవ్వుతున్న వనితలవీధి దాటి పోతున్నాడు రవి!

"ఏమండీ! మిమ్మల్నే..." పిలుపు.

వినబడనట్టే నడుస్తూ, చూడకూడదనుకుంటూనే చూశాడు రవి.

నవ్వుతూ పువ్వులా ఉన్న అమ్మాయి... తనూ అలాగే ఉండిపోయారు క్షణం సేపు. తన శరీరంలో ఓపలేని తాపం. జేబులో నోట్లు ముందుకు వెళ్ళమంటున్నాయి. ఖరీదైన అందం రా రమ్మని పిలుస్తోంది. నవ్వుతూ పిరికివాడా అని గేలి చేస్తోంది. సవాల్ చేస్తోంది. "ఊహూ!" అతని తల అడ్డంగా కదిలింది. అతను ముందుకు కదిలాడు.

వీధి చివర మునిసిపాలిటీ, వెన్నెల్లో వెలుగుతూ, చల్లగాలికి అల్లల్లాడుతోంది. వీధి నిర్మానుష్యంగా మూలుగుతోంది. చిత్తకార్తి కుక్కలు మాత్రం అరుస్తూ ఆటలాడుకుంటున్నాయి. "సృష్టికి మూలం కామం. ఇది లేక పోతే మనిషికో ప్రపంచం-ప్రపంచానికి మనిషంటూ అసలుండే వారేనా? ఎంత విచిత్రం!" గొణుక్కున్నాడు తను. కుక్కలు వాటి పనుల్లో అవి మునిగున్నాయేమో తనని పట్టించుకోలేదు, తనని చూసి అరవలేదు, వాటి లోకంలో అవి తలుపులు బిగించుకున్నాయి.

తలుపు గొళ్ళెంతీసి ఇంట్లో అడుగుపెట్టాడు. లైటువేశాడు గదంతా వెలుగు పరుచుకుంది. గొలుసుతో కట్టిపడేసిన జూలీ కళ్ళు తెరిచింది. ఒకటే అరుపు! తెంచుకోని గొలుసు, ఆపుకోలేని గొంతు గలగలా ఒకటే శబ్దం!

"ఏయ్! నిన్నే! నోర్మూయ్! నోర్మూయ్యే!" గద్దించాడు తను.

ఊహూ? అదివింటేనా?

"జూలీ..." అసహనంగా అని ఊరుకున్నాడు.

జూలీనిచూసి ముచ్చటపడి పెంచుకోవాలని నెలపిల్లప్పుడు తెచ్చాడురవి. నిన్న మొన్నలాగే అనిపిస్తున్నా దానికప్పుడే మూడేళ్ళునిండిపోయాయి. దాన్ని పెంచుకోడానికని తెచ్చుకున్నప్పుడు రవి అమ్మ చాలా గోలచేసింది. "కుక్కని పెంచడం మన ఇంటా, వంటా లేదంది, నెత్తి బాదుకుంది, ఏడ్చింది." కానీ రవి వినలేదు. ఎలాగైతేనేం ఆవిణ్ణి ఒప్పించాడు. తన అభిమతాన్ని మాత్రం మార్చుకోలేదు.

ఎల్లప్పుడూ...

ఎమరాల్డ్ బనియన్లనే ఉపయోగించండి.




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

ఇప్పుడు దానికి వయసొచ్చింది. దానికో తోడు కావాలి, దాని కామం తీరాలి. ప్రతి ప్రాణీ నెరవేర్చే జీవనసాఫల్యం అదీ అందుకోవాలి. అందుకే చీటికీ మాటికీ వీధిలో, ఊరకుక్కల దగ్గరకెళ్ళి పోతుందది. "సాంసారీ! ఒసే ఇల్లాలా!... ఇలారా!" అని రవి అమ్మా రోజుకోసారైనా అరుస్తూనే ఉంది. ఇహ లాభం లేదని రవి దాని మెడగొలుసులుతో బిగించేశాడు.

పైకి వెళ్ళాల్సొచ్చినప్పుడు తలుపుగొళ్ళెం బిగించి మరీ పోతున్నాడు.

రేపో, మాపో సరైన జాతికుక్కతో దాన్ని క్రాస్ చేయించాలని అతని ఉద్దేశ్యం. చివరికి, జూలీ అరుపులు భరించలేక గొలుసు విప్పేశాడు తను.

కాళ్ళూ, చేతులూ, ముఖం కడుక్కోవాలని పెరట్లో కొచ్చాడు.

వెన్నెల కురుస్తునే ఉంది. వెన్నెల్లో ఒళ్ళు మరచి పడుకుందామె. వెన్నెల వెలుగు ఎర్రటి ఆమె ఒళ్ళుపై పడి మెరుస్తోంది. ఒళ్ళు తెలీని మత్తుతో, ఇహలోకంతో సంబంధం కోల్పోయిన నిశ్చింతతో, వెన్నెలకి ఒళ్ళప్పగించేసిన ఆమె పేరు రత్నం!

గుడ్లప్పగించేసి చూస్తూ ఉండి పోయాడు రవి.

చెదరినపైట, ఎగసి ఎగసిపడుతున్న ఎత్తైన గుండెలు. లోతైననాభి, శరీరపు నునుపు, అర మూసినకళ్ళు, విప్పారిన పెదాలు. చందమామ లాంటి ఆమె ముఖం చూస్తుంటే అందచందా లన్నీ పరిచి ముందుంచినట్లనిపిస్తోంది రవికి.

నెమ్మదిగా కదిలి అడుగులో అడుగేసు కుంటూ ఆమెకు దగ్గరగా వెళ్ళాడు తను.

ఆమెలో కదలిక లేదు. అతన్లోనూ కదలిక లేదు. కళ్ళలో ఆమె రూపు నిలిచిపోయి వేవేగంగా కొట్టుకుంటున్న గుండె ఆగిపోయినట్టని పించిందతనికి. ఒక్క దుటున ఆమె మీద వాలిపోవా లనిపించిందతనికి.

"ఊహూ!" అతని తల అడ్డంగా కదిలింది.

మళ్ళీ గుండెల దప్పులచప్పుళ్ళు, కనురెప్పల రెపరెపలు. మెదడులో ప్రశ్నలు. ఆలోచనల పరంపరలు ఎటూ కాని పరిస్థితి.

"ఛీ! ఛీ! నేనిలా తయారౌతున్నానేం? నేను నేనేనా?" తనని తాను మందలించు కున్నాడు. నరనరాల్లో ప్రవహించిన రక్తం వేడంతా చల్లబడిపోయింది. అప్పటి వరకూ చింతనిప్పుల్లా ఎర్రగా ఉన్నకళ్ళలో చల్లటి కన్నీళ్ళు చేరుకున్నాయి,

ఇంట్లోంచి జూలీ అరుపు పెద్దగా వినిపిస్తోంది.

వద్దు వద్దు ఇటువంటి ఆలోచన్లు వద్దేవద్దు. ఆమె నిద్రపోతుంది. దీర్ఘమైన నిద్ర, గాఢమైన నిద్ర, ఇహలోకంతో సంబంధంలేని నిద్ర. ఆమెకూ, శవానికీ ఈస్థితిలో తేడా ఏముంది? ఇటువంటి ఆలోచన్లు నాకెలా కల్గుతున్నాయి?

మెలితిరిగి మంచంమీద వాలిపోయాడు తను. విచారంగా.

అతను మనోపథం మరోవైపు తిప్పుకోవాలని ప్రయత్నించేస్తూ అటూ, ఇటూ ఒత్తిగిల్లాడు. పదహారేళ్ళకే అరవైఏళ్ళ ముదిమి నింపుకున్న పద్మజ జ్ఞాపకాల్లో నిలిచిపోయింది. పదహారేళ్ళకే పెళ్ళయి భర్తపోవడంతో విధవగా మిగిలిన పద్మజ, ఆమెకళ్ళలో కాంతి, తీరని కోర్కెల అలసటా, నవ్వూ ఏడుపూ కాని ఆమెస్థితి, కదలాడాయి రవి కళ్ళముందు.

పద్మజను తను ఎంతగా ప్రేమించాడో! ఆమెను పెళ్ళిచేసుకోవాలని ఎంతగా వాంఛించాడో! కానీ ఏంలాభం? సనాతన భారతీయ సాంప్రదాయం, సంస్కారం, అందుకు అంగీకరించవని రవి అమ్మ అంగీకరించ లేదు. "పద్మజనే నువ్వు చేసుకునేట్టయితే నా శవాన్ని చూడ్డానికి సిద్ధంగా ఉండు రవీ! సిద్ధంగా ఉండు." అని బెదిరించింది రవి అమ్మ.

'అమ్మా! నువ్వుస్త్రీవై ఉండీ కూడా స్త్రీని ఆదరించలేవూ? అభిమానించలేవూ? ఆచరించవూ? ప్రాణాలకన్నా సాంప్రదాయాలు గొప్పవా? ఆలోచించమ్మా! ఆలోచించు.' అనాలనుకున్నాడు. అంతకు మించి తను చేయగల్గిందేవిటో అర్థంకాలేదు. మన కథకు పరిష్కారమూ, ముగింపూ ఇదే నంటూ పద్మజ మరణించింది. అంతే! మరో స్త్రీ జోలికి తను పోనూ లేదు, తన పెళ్ళిప్రసక్తి అమ్మ చేయనూ లేదు. రానురానూ తనలో కోరికలు చచ్చిపోతున్నాయ్! తన ఆలోచన్లు పిచ్చిపిచ్చిగా ముదిరిపోతున్నాయ్! ఇది గ్రహించిందో, ఏమో, "రవీ! మనకన్నివిధాలా తగిన సంబంధం ఒకటుంది. చూడమంటావా?" అనడిగిందామె. రవి మౌనంగా ఊరుకోవడంతో ఆమె గుడివాడ ప్రయాణమై వెళ్ళింది.

మళ్ళీ పట్నా కొచ్చాడు రవి.

ఆమె ఆహ్వానిస్తున్నట్టు అలాగే చూస్తుంది.

రవి నిట్టూర్చాడు. తలుపు గొళ్ళాలన్నీ బిగించాడు. వీధిగుమ్మంలో కొచ్చాడు. జాలీ అక్కడెక్కడా లేదు. వీధి చివర ఊరకుక్కల గుంపులో కలిసిపోయినట్లుందనుకుని వీధి ముఖం పట్టాడు. రాత్రంతా ఎక్కడెక్కడో తిరిగాడు. 'హమ్మయ్య' అనినిట్టూరుస్తూనే గడిపాడు. పిరికివాడిలా తెల్లతెల్లవారు ఝామున ఇల్లుచేరుకున్నాడు. ఇంటిదగ్గర్లో ఓ పెద్దగుంపు. వెరటి గుమ్మందగ్గర మనుష్యుల సందడి. అలజడి గోల గగ్గోల.

"రవిబాబూ! మీ ఇంట్లో దొంగలు." ఎవరో చెప్పారు.

"ఆఁ!" నిర్ఘాంతపోయాడు రవి.

"మరేం పరవాలేదు, మీ ఇల్లేం దోచుకో లేదు.

"మరి?"

"మీ ఇంట్లో పెరట్లో వాటాలో అద్దెకున్నారేం, అదే కనకయ్య భార్య రత్నాన్ని... చాకుచేసి పారిపోయారట అంతే!

"ఏవిటీ ఇది నిజమే! [illegible] నిజమే!! ప్రపంచమంతా నాలాంటి దౌర్భాగ్యులే! కామాంధులే! నాలాగా వాళ్ళూ లేరా ఏమిటి? ఆమె పతివ్రతగా కాపాడాలని పారిపోయిన నాలా, ఆ దొంగలకు [illegible]

కె. పి. జి. వారి అపూర్వ కానుక !!

* రాజా ఇజిప్షిన్ * టిప్‌టాప్ ప్లైన్.
* గోరా ఇజిప్షిన్ * చిల్డ్రిన్
* గోల్డన్ డాలర్ * కె. పి. జి. ఇంటర్ లాక్

మరియు ఇతర రకాలకు ప్రసిద్ధి చెందిన పేరు

"కె. పి. జి."

**K. P. G. Knitting Co.**

KAHDERPET : : TIRUPUR-638 601

నిజమేనా ?" గొణుక్కుంటూ నిలిచిపోయాడు రవి.

రెండు చేతుల్తోనూ ఒడిసిపట్టి ఎవరో రత్నాన్ని వీధిలోకి తీసుకువచ్చారు. నీరసంగా మూల్గుతూ "వద్దు బాబూ! నన్నే డాక్టరుకూ చూపించొద్దు. నాజీవితం ముగిసి పోయింది. ఓ...రవిబాబూ! ఆయనొస్తే నేను...నేనిక లేనని చెప్పండి." అని తలవాల్చేసింది రత్నం.

"ఇది నాగరిక ప్రపంచంలో పురాతన కథ" అప్పటికీ ఇప్పటికీ మార్పులేని, మార్పురాని కథ, పురుషుల పాదాలక్రింద, సాంప్రదాయాల తలుపుగొళ్లాల నడుమ, ఏమాత్రపు స్వేచ్ఛకు నోచుకోని స్త్రీల కథ. కన్నీరు కారుస్తున్నారా? జాలి చూపిస్తున్నారా? వద్దు బాబూ! వద్దు. ఆశయాలేవైనా మీలో ఉంటే ఆచరణలో పెట్టండి. స్త్రీని తలుపు గొళ్లాల లోపలకాదు, ప్రపంచలో ప్రగతి చూపించి శాస్త్రో, కూస్తో అందుకో నివ్వండి. సాంప్రదాయాల పేరిటా, పవిత్రత పేరిట, పశుత్వంలో ప్రబలి వంచించకండి," పిచ్చి పిచ్చిగా అరిచాడు రవి.



పి. ఎస్. ఆర్. పిక్చర్సవారి
"అడవి మనుషులు"
సినిమాస్కోప్
చిత్రంలో
అనామిక, మనోహర్